# దేశంలో గ్రీన్ హైడ్రోజన్‌కు కేరాఫ్‌గా తెలంగాణను రూపు దిద్దుతాం



- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

3

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
బుధవారం 02 అక్టోబర్ 2024
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# బోగస్‌గా మారిన కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్

- బీసీ రిజర్వేషన్ల హామీని అటకెక్కించే కుట్ర
- హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నేతల ఎద్దేవా

వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

అధికారంలోకి రాగానే అన్ని వర్గాలనూ మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, బీసీలను సహితం వంచించే ఎత్తులు వేస్తున్నదని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, శాసనమండలిలో విపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి విమర్శించారు. హైదరాబాద్ లో మంగళవారం మధుసూదనాచారి మిగతా 2లో..



## సిఎంఆర్ అక్రమాలపై విచారణకు ఆదేశం

- ప్రజాధనం దుర్వినియోగం చేస్తే ఎవరినీ వదిలిపెట్టం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** ఖమ్మం జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) అక్రమాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలద్వారా రైతులనుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లింగ్ కోసం రైస్ మిల్లర్లకు అప్పగిస్తే ఆ బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించకుండా ఎగవేసిన వారిపై కటిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు. ఏ ఏ సంవత్సరం నుంచి ఎంత మంది రైస్ మిల్లర్ల నుంచి ఎంత సిఎంఆర్ రావాల్సి ఉందని కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ మొత్తం అక్రమాలపై మిల్లర్లు, అధికారుల పాత్రపై విచారణ జరిపి బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు సూచించారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

- ఒకరికి తీవ్రమైన గాయాలు

3



## రూ. 2.80 కోట్ల విలువ చేసే గంజాయి దాహనం..

- ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్థన్ రెడ్డి పర్యవేక్షణలో
- 1120 కేజీల కేజీల గంజాయి దగ్ధం

4



# బోగస్‌గా మారిన కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్

(మొదటిపేజీ తరువాయి..)

ఆధ్వర్యంలో మాజీ మంత్రులు, పార్టీ ముఖ్య నేతలు సమావేశమై కామారెడ్డి కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ, న్యాయ స్థానాల తీర్పులు, నిపుణుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా, రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లను ఎగ్గొట్టే కుట్రలు పన్నుతున్న దన్నారు. బీసిలను బోల్తా కొట్టించాలనే కాంగ్రెస్ పార్టీ కుయుక్తులను ఎప్పటికప్పుడు ఎండగట్టి, మనకిచ్చిన హామీలన్నింటినీ అమలు చేసేదాకా బీఆర్ఎస్ పోరాడుతుం దన్నారు. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్



,మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, జోగు రామన్న,ఎల్. రమణలు మాట్లాడుతూ, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ఆరు నెలల్లో అమలుచేస్తామని నమ్మబలికిన హామీల్లో ఏ ఒక్కటీ అమలుచేయడం లేదని విమర్శించారు. 42% బీసీ రిజర్వేషన్లతో పాటు బీసీలకు కాంగ్రెస్ సర్కార్ బాకీపడ్డ హామీలన్నీ అమలుచేసే వరకు ప్రభుత్వం వెంటపడతామని వారు హెచ్చరించారు. బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ ఆదేశానుసారం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.సుమారు నాలుగు గంటల పాటు సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, మాజీ ఎంపీ బడుగు లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్,బూడిద భిక్షమయ్య గౌడ్, మాజీ కార్పోరేషన్ చైర్మన్ లు వీ.ప్రకాష్, జూలూరు గౌరీశంకర్, ఆంజనేయ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్, నాగేందర్ గౌడ్, సర్దార్ పుటం పురుషోత్తమ రావు,పల్లె రవికుమార్ పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్‌లో హోరెత్తిన బతుకమ్మ సంబురం

- **బతుకమ్మలను పేర్చి ఆటాపాటల్లో విద్యార్థినీల హుషారు**
- **పూజలు, చప్పట్లు, తాళాలు నృత్యాలతో బతుకమ్మ వేడుకలు**

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్ :** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తున్న బతుకమ్మ సంబురాలు స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో మంగళవారం హోరెత్తాయి. పాఠశాల చిన్నారులు మహిళా ఉపాధ్యాయులు బతుకమ్మలను శోభాయమానంగా పలు రకాల పూలతో పేర్చి బతుకమ్మకు గౌరీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాఠశాల మైదానంలో తాము రూపొందించిన బతుకమ్మలను ఉంచి వలయాకారంలో బతుకమ్మల చుట్టూ లయబద్ధంగా చప్పట్లు తాళాలతో నృత్యాలతో వేడుకల్లో పాల్గొన్నారు. ఒక్కేసి పువ్వేసి చందమామ, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పలురకాల గేయాలు ఆలపిస్తూ నృత్యాలు చేశారు. విద్యార్థినీలు, మహిళా ఉపాధ్యాయునీలు పాఠశాల నుంచి బతుకమ్మలతో పాఠశాల మైదానం వరకు ప్రదర్శనతో కనువిందు చేసి




సంబురాలు నిర్వహించారు. పలు రకాల నైవేద్యాలను గౌరీ మాతకు నివేదన చేసి అనంతరం నైవేద్యాలను అందరికీ పంచి ఆనందోత్సవాలతో బతుకమ్మ వైభవాన్ని చాటి చెప్పారు. అనంతరం బతుకమ్మలను నీళ్లలో నిమజ్జనం చేసే ప్రక్రియ ఉత్సాహంగా జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలు మన రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబిస్తూ విశ్వవ్యాప్తంగా ప్రతిష్టను పెంచుతున్నాయన్నారు. పుష్పాలనే భగవంతునిగా భావించి కొలిచే అరుదైన పర్వదినం బతుకమ్మ సంబరాల ద్వారా తొమ్మిది రోజులు నిర్వహిస్తున్నామన్నారు. తొలి రోజు జరిపే ఎంగిలిపూల బతుకమ్మ మొదులుకొని చివరి రోజున జరిపే సద్దుల బతుకమ్మ వేడుకల వరకు మహిళలంతా సమైక్యతను, అనుబంధాలను, ఆప్యాయతను, ఆనందాలను పంచుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మహిళా ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజును సత్కరించిన మున్నూరుకాపు ప్రముఖులు



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి:** మున్నూరుకాపు మహాసభ ప్రధాన కార్యదర్శి మంగళారపు లక్ష్మణ్ ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ తో పాటు హఫీజ్ పేట మున్నూరు కాపు సంఘం సలహాదారు పెరుక రమేష్, చైర్మన్ కానవేన రమేష్, అధ్యక్షులు పోగుల సతీష్, ఉపాధ్యక్షులు మంగళారపు ఐలయ్య, ప్రధాన కార్యదర్శి వాసాల శ్రీనివాస్, కోశాధికారి కాశెట్టి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## తెలుగింటి ఆడబిడ్డలకు ఎంపీ వద్దిరాజు శుభాకాంక్షలు



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బతుకమ్మ (పూల పండుగ) పండుగ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆడబిడ్డలందరూ వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఒక చోట గుమిగూడి ఆనందోత్సవాల మధ్య ఆడుతూ పాడుతూ తొమ్మిది రోజుల పాటు ఘనంగా జరుపుకునే పండుగ అని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతంలో అనాదిగా జరుపుకుంటున్న ఈ పండుగకు కేసీఆర్ నాయకత్వాన ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమం సందర్భంగా బతుకమ్మ పండుగకు ప్రపంచ వ్యాప్తంగా గొప్ప గుర్తింపు వచ్చిందని ఎంపీ వద్దిరాజు వివరించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా కేసీఆర్ పాలనలో పేదింటి ఆడబిడ్డలకు చీరలు బహుమతిగా అందజేసి గౌరవించడం జరిగిందని గుర్తు చేశారు. భక్తి ప్రపత్తులతో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పండుగను ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవలసిందిగా ఆడబిడ్డలను ఎంపీ రవిచంద్ర కోరారు.

## జాతీయ యువజన ఉత్సవాలలో యస్.బి.ఐ.టి. విద్యార్థుల హవా



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి:** జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా, జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో యస్.బి.ఐ.టి. విద్యార్థులు సైన్స్ మేళా విభాగంలో జాతీయ స్థాయి విజేతలుగా నిలిచారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయటానికి ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయని, యస్.బి.ఐ.టి. విద్యార్థులు సైన్స్ మేళా విభాగంలో ప్రథమ మరియు ద్వితీయ స్థానాలను గెలుచుకోవడం ఎంతో హర్షనీయమని తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి మాట్లాడుతూ మా విద్యార్థుల ప్రాజెక్టులు సాంకేతికతను నవ సమాజ శ్రేయస్సుకు వినియోగపడేలా రూపొందించడం గర్వనీయమని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్, వివిధ విభాగాల అధిపతులు విద్యార్థులకు అభినందనలను తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ జి. ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాఎ ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? యన్. శ్రీనివాసరావు, డాఎ కె. అమిత్ బింధాజ్, డాఎ జె. రవీంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

### ఒకరికి తీవ్రమైన గాయాలు



**కెరటం న్యూస్ ప్రతినిధి:** కారేపల్లి మండలం భాగ్యనగర్ తండా పంచాయతీ పరిధిలోని బొట్రాసి కుంట వద్ద ఇల్లందు కారేపల్లి రహదారి మార్గంలో మంగళవారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా,ఒకరికి తీవ్రమైన గాయాలు అయ్యాయి.ఈ ప్రమాదంలో గుట్టకిందగుంపు గ్రామానికి చెందిన ఉండం సూర్యనారాయణ ఉండం సుగుణ భార్యాభర్తలు, ఓపెన్ కాస్ట్ మూసివేసిన దగ్గర సోలార్ ప్లాంట్ లో పనిచేస్తున్న ఇంజనీర్ వెంకటేష్ ప్రమాద స్థలంలోని మృతి చెందారు. వివరాల్లోకెళ్తే సింగరేణి సంస్థకు చెందిన సోలార్ ప్లాంట్ లో పనిచేస్తున్న ఇంజనీర్ వెంకటేష్,అహల్య తండాకు చెందిన డీజే రాజు ఇరువురు మోటార్ బైక్ పై వస్తున్న క్రమంలో బొడ్రాస్ కుంట వద్ద భార్య భర్తలను మోటార్ సైకిల్ పై వస్తున్నవారు ఢీ కొనగా ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెప్తున్నారు.ఈ ఘటనలో తీవ్ర గాయాల పాలైన రాజును మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యం అందజేస్తున్నారు. దీనికి సంబంధించి కారేపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్ఏఆర్ రైస్ మిల్లు ఆస్తులు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

- **మిగతా నాలుగు మిల్లుల యాజమాన్యాలు ఆస్తులు జప్తు చెయ్యాలి**
- **రెండు వందల కోట్ల రూపాయలు కుంభకోణంకు సహకరించిన జిల్లా అధికారులను సర్వీస్ నుంచి బర్తరఫ్ చేసి క్రిమినల్ చర్యలు తీసుకోవాలి**
- **ప్రస్తుత మంత్రి, మాజీ మంత్రి అనుచరులే కుంభకోణంలో పెద్ద తలకాయలు**
- **తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



**వనం నాగయ్య, కెరటం న్యూస్ :** ఖమ్మం జిల్లాలో రెండు వందల కోట్ల రూపాయలు సిఎంఆర్ ధాన్యం కుంభకోణం లో పెద్ద తలకాయలు తాజా మంత్రులు, మాజీ మంత్రుల అనుచరులే అని ఎస్ ఏ ఆర్ రైస్ మిల్లు తోపాటు మిగితా నాలుగు రైస్ మిల్లు యజమానులు కుటుంబ సభ్యులు ఆస్తులు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం వైరా మండలం సిరిపురం గ్రామం లో సిపిఎం గ్రామ మహాసభలు సందర్భంగా జరిగిన సభలో రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రాజకీయం వ్యాపారం విడదీయరాని బంధం ఏర్పడి భారీ కుంభకోణాలకు తెరలేపారు అని అన్నారు. ప్రభుత్వం రైతులు దగ్గర వరి ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు బియ్యం ఆడించుటకు అప్పగించారు అని ఇప్పుడు ధ్యానం లేదు, బియ్యం లేవు రెండు వందల కోట్ల రూపాయలు బియ్యం సరఫరా చేయకుండా జిల్లా అధికారులు మిల్లుల యాజమాన్యాలు తో కుమ్మక్కు అయ్యారని సమగ్ర విచారణ జరిపి రెండు వందల కోట్ల రూపాయలు కుంభకోణం కు కారకులు నుంచి డబ్బులు రికవరీ చేయడం తోపాటు శాశ్వతంగా మిల్లుల సీజ్ చేయాలని రాంబాబు అన్నారు, అధికారంలో ఉన్న మంత్రులు బంధువులు స్నేహితులు గా జిల్లాలో చలామణి అయ్యేవారు ఈ కుంభకోణానికి ప్రధాన పాత్ర సూత్రధారులు అని అన్నారు. రెండు వందల కోట్ల రూపాయలు కుంభకోణం లో ఎస్ ఏ ఆర్ రైస్ మిల్లు 82 కోట్ల రూపాయలు భాగస్వామ్యం అని జిల్లా మంత్రులు పేరు చేప్పుకొని ప్రభుత్వ భూములు ఆక్రమణ, రైతులు సాగు భూములు రహదారులు కబ్జా,మట్టి, ఇసుక మాఫియా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాంబాబు కోరారు ఈ కార్యక్రమంలో వైరా మండల సిపిఎం కార్యదర్శి తోట నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, నల్లమల కోటేశ్వరరావు, చింత నిప్పు చంద్రరావు,ద్రోణాదుల నాగేశ్వరరావు, లక్ష్మయ్య,మధు ,, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో గ్రీన్ హైడ్రోజన్‌కు కేరాఫ్‌గా తెలంగాణను రూపు దిద్దుతాం

- **రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**




**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ల ఏర్పాటు, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సాంకేతికత పై జపాన్ కంపెనీ యమానాషీ సహకారంతో ముందడుగు. రానున్న కాలంలో థర్మల్ విద్యుత్తుకు ప్రత్యామ్నాయంగా పునరుత్పాదక విద్యుత్తును ఉత్పత్తి చేయాల్సి ఉన్నందున, తెలంగాణలో ఇప్పటినుండే పెద్ద ఎత్తున సోలార్ ప్లాంట్లను, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్లను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాం.. జపాన్‌లో టోక్యో నగరానికి వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న యమానాషీ గ్రీన్ హైడ్రోజన్ కంపెనీ పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. అక్కడ జరుగుతున్న గ్రీన్ హైడ్రోజన్ ఉత్పాదనను స్వయంగా పరిశీలించారు. జపాన్ దేశంలో మొట్టమొదటి పవర్ టు గ్యాస్ కంపెనీగా పేరొందిన యమానాషీ రిసెర్చ్ సెంటర్లో ఆయన సైంటిస్టులు, నిర్వహకులతో గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ ఉత్పత్తి ప్రక్రియను, ఇతర పునరుత్పాదక విద్యుత్ సాంకేతికతలను పరిశీలించారు.

## మదర్ థెరిసా డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**కెరటం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 1 దుమ్ముగూడెం:** భద్రాచలం మదర్ థెరిసా డిగ్రీ, పీ జి కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. కళాశాల విద్యార్థులు పలు రకాల పూలతో బతుకమ్మలను అలంకరించి కళాశాల ప్రాంగణం వరకు తల మీద బతుకమ్మలను మోసుకుంటూ వచ్చి ప్రాంగణంలో పేర్చి బతుకమ్మ డాన్సులతో అదుర్స్ అనిపించేలా ధూమ్ ధామ్ చేశారు విద్యార్థిని, విద్యార్థులు తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మ సంబరాలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ తోటమల్ల వెంకట రమణ,ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం కళాశాలలవిద్యార్థులు పాల్గొన్నారు.

# రూ. 2.80 కోట్ల విలువ చేసే గంజాయి దాహనం..

- ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్ రెడ్డి పర్యవేక్షణలో
- 1120 కేజీల కేజీల గంజాయి దగ్ధం



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం జి ల్లాలోని ఆరు ఎక్సైజ్ పోలీషన్ల పరిధిలో 72 కేసుల్లో పట్టుకున్న 1120 కేజీల గంజాయిని ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి పర్యవేక్షణలో మంగళవారం దాహనం చేశారు. ప్రభుత్వ అనుమతి కలిగిన ఏ డబ్ల్యూ ఎస్ కన్సల్టింగ్ లిమిటేడ్ గోపాలపేట తల్లాడ మండలంలో దాహనం చేశారు. ఖమ్మం, 1, 2, నేల కొండపల్లి , వైరా, మధిర, సత్తుపత్తి అబ్కారీ స్టేషన్ పరిధిలో 72 కేసుల్లో పట్టుబ డిన గంజాయిని దగ్ధం చేశారు. గంజాయి దగ్ధం కార్యక్రమంలో అసిస్టేంట్ కమిషనర్ గణేష్, ఏఈఎస్ వేణుగోపాల్‌రెడ్డి, పోలీస్ స్టేషన్ల సీఐలు పాల్గన్నారు. ఖమ్మం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 40 కేసుల్లో 484 కేజీల గంజాయి, ఖమ్మం 2 స్టేషన్‌లో 15 కేసుల్లో 170 కేజీలు, నేటలకొండపల్లి స్టేషన్‌లో ఒక కేసులో 140 కేజీలు, వైరా స్టేషన్‌లో ఆరు కేసుల్లో 90 కేజీలు, మధిర స్టేషన్ పరిధిలో 9 కేసుల్లో 224 కేజీలు, సత్తుపల్లిలో ఒక కేసులో 10 కేజీల గంజాయిని ఎక్సైజ్ తీసుకొని డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి పర్యవేక్షణలో గంజాయిని దాగ్ధం చేశారు.

## జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో సత్తా చాటిన జడ్.పి.హెచ్.ఎస్ మధిర విద్యార్థినీలు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాస్థాయిలో జరిగిన ఆటల పోటీల నందు మధిర జోన్ బాలికల కబడ్డీ జూనియర్ టీం విన్నర్ గా, సీనియర్ టిం రన్నర్ గా సత్తా చాటుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రార్థన సమయంలో ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు నండూరి విజయ శ్రీఅభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఖమ్మం పట్టణ కేంద్రంగా జరిగిన ఈ పోటీల్లో మధిర జోన్ తరపున కబడ్డీ బాలికల జూనియర్, సీనియర్ టీం లలో బిందు, శిరీషలు కెప్టెన్స్ గా ప్రతిభ చాటటమే కాకుండా, భవాని,నవ్య.శ్రావణి, మౌనిక లు క్రీడాకారులుగా అత్యుత్తమ ప్రతిభ కనబరచటం. ఆ విద్యార్థులు పాఠశాల విద్యార్థులు కావటం అందరికీ గర్వకారణం అని కొనియాడారు. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించి ఛాంపియన్స్ గా నిలిపిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు బొంది లి చైతన్యను అభినందించారు. భవిష్యత్తులో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని అభిలాషిం చారు. విద్యార్థులను అభినందించిన వారిలో వార్డు కౌన్సిలర్ గద్దల మాధురి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కే కృష్ణవేణి, ప్రాథ మిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి నటరాజకుమారి, పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి, నాగూర్ వలి, శ్రీనివాసరావు, నరసింహారావు, జీవన ప్రశాంతి, విజయలక్ష్మి, శ్రీను, శంకరరావు, రాజశేఖర్ రావు, భట్టాచార్య, లాల్ అహ్మద్, శంషాద్ బేగం, రాజ్యలక్ష్మి, సమతలు ఉన్నారు.

## దుమ్ముగూడెం కమలాపురం పోస్ట్ ఆఫీస్‌లను సందర్శించిన ఖమ్మం జిల్లా పోస్టల్ సూపరిండెంట్ వీరభద్ర స్వామి



**కెరటం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 1 దుమ్ముగూడెం :** దుమ్ముగూడెం చర్ల మండలాలలో పలు పోస్ట్ ఆఫీస్ లను ఉమ్మడి ఖమ్మం జిల్లా పోస్టల్ సూపర్డెంట్ వీరభద్ర స్వామి మంగళవారం పర్యటనలో సందర్శించారు సందర్భంగా దుమ్ముగూడెం మండలంలో పెద్ద కమలాపురం బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ రికార్డులను పరిశీలించి అనంతరం దుమ్ముగూడెం సబ్ పోస్ట్ ఆఫీస్ ను పరిశీలించారు , ఈ సందర్భంగా దుమ్ముగూడెం సబ్ పోస్ట్ ఆఫీస్ అధికారులతో మాట్లాడుతూ దుమ్ముగూడెం పోస్టల్ సబ్ పోస్ట్ ఆఫీస్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు, సబ్ పోస్ట్ ఆఫీస్ లో పనిచేస్తున్న సిబ్బంది గ్రామాల్లో అన్ని వేళ ల అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని, సూచించారు, అనంతరం దుమ్మగూడెం శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ కమిటీ సాదర స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ పర్యటనలో భద్రాచలం పోస్టల్ నార్త్ డివిజన్ ఏఎస్పి అశోక్ కుమార్, మెయిల్ వర్సెస్ గోపాల్, సబ్ పోస్ట్ మాస్టర్, నరేంద్ర, ఎం టి ఎస్ పూర్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధిర వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ పంపిణీ




**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర వనిత వాసవి క్లబ్ గ్రేటర్ మధిర క్లబ్ వాసవి క్లబ్ యూత్ మధిర వైరా వైభవం వాసవి క్లబ్ ఎరుపాలెం వారు సంయుక్తంగా తయారు చేసినటువంటి పళ్ళు విత్తనాలు బాల్స్ ను ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ వారి ఆదేశం మేరకు ఐదు కోట్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. దీనిలో భాగంగా గాంధీ జయంతిని పురస్కరించుకొని మధిరలో గల కలయిక వాకర్స్ క్లబ్, మధిర సిమ్మర్స్ అసోసియేషన్ వారికి ఈ సీడ్ బాల్స్ ని వారికి అందజేయడం జరిగినది రేపు ఈ ఇరువురు కూడా గాంధీజీ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ లో భాగంగా గాంధీ జయంతి రోజు ఈ సీట్ బాల్ నాటే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సిమ్మరసండు వాకర్స్ నిర్వాహకులు ఈ సందర్భంగా తెలియజేసినారు ఈ కార్యక్రమంలో మధిర వంచ వాసవి క్లబ్, జోన్ చైర్మన్ గుండా లక్ష్మీ సింధూర సీఎంఆర్ ఇంచార్జ్ ఇరుకుల్ల సురేష్ మధిర వాసవికుల అధ్యక్షులు చల్లా సత్యనారాయణ మధిర వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు వాకర్స్ కోఆర్డినేటర్ టీవీ రెడ్డి సిమర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి రెడ్డి మిత్రబృందం పాల్గొన్నారు.

## మధిర సామాజిక సేవకులకు జిల్లా కలెక్టర్ ముజమ్మల్ ఖాన్ సత్కారం







**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని మధిర ప్రాంతంలో వృద్ధులై ఉండి కూడా సమాజ సేవకు అంకితమై మధిర ప్రాంతంలో ఎంతోమంది పేదలకు సహాయ సహకారాలు అందించిన సామాజిక సేవకులు పుల్ల ఖండం చంద్రశేఖర్, మాధవరపు నాగేశ్వరావు, బాబ్లా గార్లను మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మల్ ఖాన్ ఘనంగా సన్మానించారు.

## రేలకాయలపల్లి ఆశ్రమ గిరిజన పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**కెరటం న్యూస్ ప్రతినిధి:** కారేపల్లి మండలం రేలకాయలపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం ఘనంగా బతుకమ్మ సంబరాలు జరిగాయి..తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థినీలతో బతుకమ్మల పండుగ వాతావరణంలో విద్యార్థిని విద్యార్థులకు కేరింతల మధ్య జరిగింది.ఆశ్రమ పాఠశాల బతుకమ్మ సంబరాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సిబ్బంది పాల్గొన్నారు..

## యలమంచి సీతారామయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్.డి 18 కాలువ పూడిక తీత పనులు



**కెరటం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 1 దుమ్ముగూడెం:** మండల పరిధి అంజిపాక సమీపంలో తాలిపేరు ఎడమ ప్రధాన కాలవకి కూడికతో కష్టాలు పంట పొలాలకు నీటి సరఫరా ఇబ్బందిగా మారింది. ఈ సమస్యపై స్థానిక రైతులు తీవ్ర ఇబ్బందులకు ముగ్గురు అవుతుండగా ఈ సమస్యపై స్పందించిన శ్రీను బాబు యలమంచి సీతారామయ్య ట్రస్ట్ సహకారంతో, రైతు సంఘం ఆధ్వర్యంలో జెసిబి తో పూడిక తీయించారు. ఈ పనులను వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు మంగళవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండలంలో ప్రజల కోసం నిరంతరం పనిచేసిన యలమంచి సీతారామయ్య స్ఫూర్తితో ట్రస్ట్ ఏర్పాటుచేసి దాని కన్వీనర్ గా యలమంచి శ్రీనుబాబు ప్రజలకు ఏ సమస్య వచ్చినా స్పందించటం అభినందనీయమని అన్నారు. రైతాంగం నష్టపోకుండా ఎండాకాలంలోనే తాలిపేరుకు సంబంధించిన పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణ, రైతు సంఘం సీనియర్ నాయకులు తెల్లం ధర్మయ్య, కోరే రాము, వెంకటేశ్వరరావు , చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక, మానసిక వికాసం పెంపొందుతుంది

- **టాలెంట్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సీఐ అశోక్**





**కెరటం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 1 దుమ్ముగూడెం:** క్రీడలతో శారీరిక మానసిక వికాసం పెంపొందుతుందని క్రీడలతో శారీరక మానసిక దృఢత్వం ఉంటారని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట రావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ములకపాడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న దుమ్ముగూడెం టాలెంట్ క్రికెట్ లీగ్ పోటీలను దుమ్ముగూడెం సిఐ అశోక్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువ దశ నుంచే క్రీడలు ఆడితే శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతా రన్నారు. క్రికెట్ పోటీల్లో గెలుపోటములను స్ఫూర్తిగా స్వీకరించారు. నూతన వరవడిలో క్రికెట్ లీగ్ పోటీలను నిర్వహిస్తున్న నిర్వాహకులు అభినందించారు. దుమ్ముగూడెం సిఐ అశోక్ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి లక్ష్యాలను నెరవేర్చుకోవాలని తెలిపారు.క్రీడలు వ్యక్తిగా భవిష్యత్తులో ఎదగడానికి దోహదపడతా యని అన్నారు క్రీడలలో రాణించిన అనేకమంది క్రీడాకారులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని తెలిపారు అనంతరం ఎమ్మెల్యే ,సిఐ బ్యాటు బంతితో మైదానంలో కొద్దిసేపు క్రికెట్ ను ఆడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సీతమ్మ ఎస్సై గణేష్ మండల అధ్యక్షుడు వినిల్ అబ్బులు కాంగ్రెస్ నాయకులు శివాజీ దర్శి సాంబశివరావు పిలక వెంకటరమణారెడ్డి కుంజ శ్రీనివాస్ రావు ఉబ్బ వేణు కోడి చంటి బాలాజీ స్వామి తునికి కామేష్ నిర్వాహ కమిటీ సభ్యులు రేసు శ్రీను తెల్లం హరికృష్ణ రఘు రాము సుమన్ హేమంత్ గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పాలనలో మహిళలపై పెరిగిన అణచివేత

**మనుధర్మం పేరుతో మృగాలుగా మార్చుతున్నారు.**



**కారేపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి :** బీజేపీ పాలనలో మహిళలపై అఘాయిత్యాలు అణచివేత ద్రోరణి విపరీతంగా పెరిగిందని ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి విమర్శించారు. మంగళవారం కారేపల్లి మండల ఐద్వా మహాసభ మాణిక్యారం లో సూరబోర ధనమ్మ అధ్యక్షతన జరిగింది. ఈసభలో మాచర్ల భారతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో తమ సత్తాచాటుతున్న పాలకులు మాత్రం తమ పురుషాధిక్యతను ప్రదర్శిస్తూ అనేక రూపాలలో వివక్షతచూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ దాని మిత్రపక్షాల పాలిత రాష్ట్రాల్లైన గుజరాత్,మణిపూర్, ఉత్తరప్రదేశ్‌లో మానవ హక్కులు మంటకలిశాయన్నారు. ప్రభుత్వంను విమర్శించిన వారిపై బుల్డోజర్లను ప్రయోగిస్తూ రక్షసపాలనను సాగిస్తున్నారన్నారు. మహిళలు వంటింటికే పరిమితంకావాలనే మనుధర్మశాస్త్రాన్ని బీజేపీ గట్టిగా సమర్ధిస్తుందన్నారు. మనుధర్మశాస్త్రం పేరుతో మృగాలుగా మారి బడుగు, బలహీన వర్గాలు, ముస్లింలు, మహిళలపై దాడులకు తెగబడుతున్నారని విమర్శించారు. ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు నెలకు రూ.2500 వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళ స్వయంసహాయక సంఘాల మహిళలకు ఒకొక్కరికి రూ.10 లక్షల వడ్డీ లేని రుణాలు అందించి మహిళా సాధికారితకు పాటుపడాలని కోరారు. మహిళలు చైతన్యవంతం అవ్వటం తోనే హక్కులు సాధించుకోగల్గుతారన్నారు. అంతకు ముందు మాణిక్యారంలో మహిళలు ప్రదర్శన నిర్వహించి ఐద్వా జెండాను సీనియర్ నాయకురాలు కరపటి రాంబాయమ్మ ఎగరవేశారు. బతుకమ్మ ను పేర్చి పాటలు పాడారు. అమరులైన మల్లుస్వరాజ్యం, సీతారాం ఏచూరి,కొండపల్లి దుర్గాదేవి, చాకలి ఐలమ్మల చిత్రపటాల ఎదుట నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాళ్లు తాళ్లపల్లి విజయ, కొండబోయిన ఉమావతి, మండల నాయకురాళ్లు కరపటి సీతమ్మ, పాయం వరలక్ష్మి, కేసగాని నీలిమ, పాసిన్ని పద్మ, తల్లా మల్లమ్మ, సునిత, రమాదేవి, రాంబాయమ స్వరూపరాణి, కౌలస్య, రమ్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగల్లపల్లి ఎత్తిపోతల పథకాన్ని ఈ ప్రభుత్వ మైన ప్రారంభిస్తుందా

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి సూటి ప్రశ్న**



కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్

**కెరటం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 1 దుమ్ముగూడెం:** ప్రగల్ల పల్లి ఎత్తిపోతల పథకం నిర్మించడంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ఏర్పడిన తర్వాత ఏర్పాటైన కొత్త ప్రభుత్వం పాలల్లో కూడా తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ప్రగల్లపల్లి ఎత్తిపోతల పథకాన్ని నిర్మిస్తుందా అని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సూటి ప్రశ్న వేశారు. మంగళవారం ముసలిమడుగు గ్రామంలో లోసీతానగరం, పెద్ద బండి రేవు శాఖల మహాసభలు వాగే ఖాదర్ బాబు,సోయం సుశీల అధ్యక్షతన జరిగాయి. ప్రారంభ సూచికంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు పతావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రగల్లపల్లి ఎత్తిపోతల పథకం పూర్తి అయితే దుమ్ముగూడెం మండలంలోని 45 గ్రామాలలోని ఆదివాసి రైతాంగానికి 20వేల ఎకరాలకి లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు. ఇంత ప్రాధాన్యత కలిగిన ఈ ప్రాజెక్టు గురించి ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం సోచనీయమని అన్నారు. ఈ ప్రాజెక్టుపై స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ,మర్మం చంద్రయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు వాగే ఖాదర్ బాబు,సోయం వీరరాజు,సకినాల సతీష్, లక్ష్మీ నర్సు, కనకారావు,కోరం మురళి, నాగుల పార్వతి, కొమరం రత్నం, హరిబాబు,నాగమణి,రాము,, సారయ్య తదితరులు పాల్గొన్నారు.